తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
31 జనవరి 2025
సంపుటి : 219
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కుంభమేళాలో మరోసారి
# అగ్ని ప్రమాదం

- కదిలిస్తే కన్నీటి కథలే..
- కుంభమేళా మిగిల్చిన చేదు అనుభవాలు
- అగ్ని ప్రమాదంలో టెంట్లు దగ్ధం
- తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

ప్రయాగ్‌రాజ్
తొక్కిసలాట ఘటన తర్వాత ఆచూకీ తెలియకుండా పోయిన తమ వారి కోసం చాలా మంది వెతుకుతూ కన్పించారు. క్షతగాత్రులు -మిగతా 3 లో

## నేటి నుంచి
# పార్లమెంట్

### ఆమోదం కోసం 16 బిల్లులు జాబితా



- నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుంభమేళా తొక్కిసలాట పై ప్రతిపక్షాలు పట్టు
- అన్ని పార్టీలూ సహకరించాలి : కిరణ్ రిజిజు
- సభలు సజావుగా జరిగేందుకు సిద్ధం : ప్రతిపక్షాలు
- సభలను ప్రారంభించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- రేపు కేంద్ర బడ్జెట్





న్యూఢిల్లీ
ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టు బట్టాయి. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుదలతోపాటు కుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు గురువారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జె.పి నడ్డా, అర్జున్ -మిగతా 3 లో



## విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు

- హిమాచల్‌ప్రదేశ్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తి
- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

హైదరాబాద్ తరంగాలు
తెలంగాణ విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో -మిగతా 3 లో



## రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

### 11కు విచారణ వాయిదా

సుల్తాన్‌పూర్
కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు విచారణ ఫిబ్రవరి 11కు వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఎంపీ, -మిగతా 3 లో



## శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

- మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గవర్నర్, సీఎం నివాళులు

హైదరాబాద్‌తరంగాలు
గాంధీజీ సూచించిన శాంతి, అహింసల ఆచరణే ఆయనకిచ్చే అసలైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూఘాట్‌లో వారు గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహాత్మాగాంధీ -మిగతా 3 లో

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్
# రసాభాస



- రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా
- మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన బీఆర్‌ఎస్ సభ్యులు
- వారిని బయటకు తీసుకెళ్లిన మార్షల్స్
- చర్చ లేకుండానే రూ.8,440 కోట్ల బల్దియా వార్షిక బడ్జెట్ ఆమోదం
- మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మృతికి సభ్యుల సంతాపం
- మహాత్మాగాంధీకి నివాళులు

హైదరాబాద్‌తరంగాలు
జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన కార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం రసాభాసగా కొనసాగింది. రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా పడింది. ఉదయం 10:30 గంటలకు మొదలైన సభలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. -మిగతా 3 లో





## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్

- ఫోన్ చేసిన వ్యక్తి మతిస్థిమితం లేని వానిగా గుర్తింపు

హైదరాబాద్
హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పేల్చి వేస్తామని గురువారం బెదిరింపు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఫోన్ చేసి -మిగతా 3 లో



## గగనతలంలో ఘోరం

- అమెరికాలో విమానాన్ని ఢీకొన్న సైనిక హెలికాప్టర్
- నదిలో పడిన శకలాలు
- 28 మృతదేహాల వెలికితీత
- మిగిలిన వారి కోసం కొనసాగుతున్న సహాయ చర్యలు
- రెండింటిలోనూ మొత్తం 67మంది

వాషింగ్టన్:
అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగినపుడు హెలికాప్టర్‌లో ముగ్గురు వున్నారు. విమానంలో 60మంది ప్రయాణికులు కాగా, నలుగురు సిబ్బంది వున్నారు. -మిగతా 3 లో

# కుంభమేళాలో మరోసారి అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

చికిత్స పొందుతున్న ఆస్పత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయిందీ రాత్రి వరకూ ప్రకటించనే లేదు. సమాచారం అడిగితే అధికారుల నుండి మౌనమే సమాధానంగా వచ్చింది. వదంతులు నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని మాత్రం చెప్పారు.

నిద్రావస్థలో వ్యవస్థలు

వాస్తవానికి కుంభమేళాపై ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం విస్తృత ప్రచారం చేసింది. సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ప్రతి దానికీ లెక్కలు చెప్పారు. ప్రత్యేక రైళ్లు ఎన్ని వచ్చాయి? వాటిలో ఎంత మంది ప్రయాణించారు? ఎంత మంది స్నానాలు చేశారు?%ౌ%ఇలా ప్రతి రెండు గంటలకూ ఓ బులెటిన్ విడుదలయ్యేది. కానీ తొక్కిసలాట తర్వాత మృతులు, గాయపడిన వారి సమాచారం అందించడానికి అనేక గంటల సమయం పట్టింది. మృతులు, క్షతగాత్రులు, జాడ తెలియకుండా పోయిన వారి వివరాల కోసం బంధువులు, స్నేహితులు ఇటూ అటూ పరుగులు తీస్తూ అల్లాడిపోయారు.

**కట్టలు తెంచుకున్న ఆగ్రహం**

'నా సోదరి రేణు ఆచూకీ తెలియడం లేదు' అని అజరు కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాగరాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రి మార్చురీ ఎదుట ఆయన ఆత్రుతగా ఎదురు చూస్తూ కన్పించారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నానని, సమాచారం చెప్పాలని పోలీసులను వేడుకున్నానని, క్యూలో నిలబడి వేచి ఉండమని వారు సలహా ఇచ్చారని తెలిపారు. 'ఆస్పత్రికి ఎన్ని మృతదేహాలు వచ్చాయో వారికి తెలియదా? వారి వద్ద సమాచారమే లేదా?' అని తిరుపతికి చెందిన మనీష్ పాండే ఆగ్రహంతో ప్రశ్నించారు. ఆయన కూడా తన సోదరి కోసం వెదుకుతున్నారు. ఘటనా స్థలంలో చెప్పులు, బట్టలు, నీటి సీసాలు, వ్యక్తిగత సామగ్రి%ౌ%ఇలా అన్నీ చెల్లాచెదురుగా కన్పించాయి. పోలీసులు మానవ హారాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు కొంత వరకూ ప్రయత్నించారు. లౌడ్‌స్పీకర్లలో సూచనలు అందించారు. అయినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

**ఏం జరిగింది?**

త్రివేణీ సంగమంలో అసలు ఏం జరిగిందనే విషయంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమం వద్దకు జనం ఒక్కసారిగా భారీ సంఖ్యలో తరలి వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘాట్‌లో ప్రవేశించేందుకు ఏర్పాటు చేసిన నాలుగు గేట్లలో మూడింటిని మూసేశారని కొందరు చెప్పారు. దీంతో తెరిచి ఉంచిన ఒకే గేటు వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. స్నానాలు చేసే తొందరలో కొందరు బారికేడ్లను పడదోసి లోపలికి పరుగులు తీశారు. 'తోపులాట జరిగింది. కర్రలతో కట్టిన బారికేడ్ విరిగింది. చాలా మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు' అని 60 ఏండ్ల బేరీ దేవి చెప్పారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారిలో ఆమె భర్త కూడా ఉన్నారు. తాను ముందుగా ఆస్పత్రికి వెళ్లానని, అక్కడి వారు తనను మార్చురీ వద్దకు పంపారని విలపిస్తూ అన్నారు.

తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి సమీపంలోని పిల్లర్ నెంబర్ 147 వద్ద గందరగోళం నెలకొన్నదని మరి కొందరు తెలిపారు. తన తల్లి మృతదేహం కోసం మార్చురీ వద్ద వేచి ఉన్న జయప్రకాష్ సోనీ మాట్లాడుతూ భక్తుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగిందని చెప్పారు. 'రాత్రి 1-1.30 గంటల సమయంలో జనం ఇక్కడికి పరుగులు పెడుతూ వచ్చారు.

# నేటి నుంచి పార్లమెంట్

(మొదటి తరువాయి)

రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కె సురేష్, గౌరవ్ గొగోరు, ప్రమోద్ తివారీ, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెక్ ఓబ్రెయిన్, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, ఎస్పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, జేఎంఎం ఎంపీ మహువా మాంఝి, ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ ఫౌజియా ఖాన్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె ప్రేమ్‌చంద్రన్, టీడీపీ ఎంపీలు బీదా మస్తాన్‌రావు, దగ్గుమల్ల ప్రసాదరావు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి సహా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం సహకరిస్తే పార్లమెంటు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలనీ, ఆర్థిక మందగమనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అనేక సమస్యలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

వక్ఫ్ బిల్లును పరిగణనలోకి తీసుకున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) నిబంధనలు పాటించకుండా నివేదికను రూపొందించడాన్ని కూడా ప్రతిపక్షాలు ప్రశ్నిం చాయి. జేపీసీ ఛైర్మెన్ ఏకపక్షంగా వ్యవహరించారని ఎత్తి చూపాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు కేటాయించిన రోజుల సంఖ్యపై పార్లమెంటరీ బులెటిన్‌ను ప్రచురించడంపై ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) ప్రత్యేక హక్కు అని అన్నారు. ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీలను రాజకీయం చేసిందనీ, తన మెజారిటీని ఉపయోగించి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ప్రభుత్వం పార్లమెంటరీ ప్యానెల్స్‌లో తన ఎజెండాను అమలు చేస్తోందనీ, బీఏసీ సమావేశాల్లో హౌస్ బిజినెస్‌ను ఖరారు చేసే పార్లమెంటరీ విధానాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కుంభమేళాను రాజకీయం చేసిందనీ, సామా న్యుడి ప్రాణాలను బలిగొంటు న్నదని విమర్శించాయి. ఈ కార్య క్రమంలో వీఐపీ సంస్కృతితో సామాన్యులకు ఇబ్బందు లను సృష్టిస్తోందని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా నిర్వహణలో జరిగిన తొక్కిసలాటపై చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ రసాభాస

(మొదటి తరువాయి)

అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే, ఎలాంటి చర్చ లేకుండానే బల్దియా రూ.8,440కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. చర్చ లేకుండా ఎలా ఆమోదిస్తారంటూ మేయర్ తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై కాకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మొదటి నుంచీ పట్టుబట్టారు. బడ్జెట్ ఆమోదం పూర్తయిన తర్వాత కౌన్సిల్ సమావేశం నిర్వహిద్దామని మేయర్ చెప్పడంతో సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ఆరు గ్యారంటీల అమలుపై నిలదీశారు. కాంగ్రెస్ డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు నినాదాలు చేస్తూ మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ కార్పొరేటర్ల వద్ద ఉన్న ప్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించేశారు. మేయర్ మార్షల్స్‌ను పిలిపించి నలుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను బయటకు పంపించారు. వారిని కౌన్సిల్‌లోకి అనుమతించాలని మిగతా బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దాంతో తిరిగి కౌన్సిల్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. రెండు గంటల్లోనే ఐదుసార్లు కౌన్సిల్ వాయిదా పడింది. అడుగడుగునా మేయర్ ప్రసంగానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డుపడటంతో వారిని జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్‌తో బయటకు పంపించారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రభుత్వానికి, మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దాంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని మహంకాళీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ సభ్యులతో కౌన్సిల్ సమావేశాన్ని సాయంత్రం వరకు కొనసాగించారు.

# గగనతలంలో ఘోరం

(మొదటి తరువాయి)

మరికొద్ది క్షణాల్లో రొనాల్డ్ రీగన్ జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కానున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎంతమంది మరణించారనే విషయమై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అయితే ఇప్పటివరకు 28మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం విమాన శిధిలాలు పడిన పొటొమాక్ నదిలో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యంత రద్దీగా వుండే రీగన్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేశారు.

**అంతా 30 సెకన్ల లోనే**

ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాల ముందుగా నిడివి తక్కువ గల రన్‌వే పై ల్యాండ్ అవగలరా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు విమాన పైలట్లను అడిగారు . అందుకు పైలట్లు అంగీకరించడంతో కంట్రోలర్లు విమానం ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చారు. కొత్త రన్‌వేపైకి రావడానికి విమానం సిద్ధమవుతుండగానే హఠాత్తుగా అదే మార్గంలోకి బ్లాక్ హాక్ హెలికాప్టర్ రావడాన్ని కంట్రోలర్లు చూశారు. ఎదురుగా వస్తున్న విమానం మీకు కనబడుతోందా అని వారు ప్రశ్నించారు. వెంటనే మరో రేడియో కాల్‌ను కూడా పంపారు. కానీ ఈలోగానే జరగాల్సిన అనర్థం జరిగిపోయింది. సెకన్లు కూడా గడవలేదు. రెండు విమానాలు ఆకాశంలో ఢీకొన్నాయి. ఆ సమయంలో విమానం రన్‌వేకు సరిగ్గా 2400 అడుగుల దూరంలో వుంది. అంటే పొటొమాక్ నది మధ్య భాగానికి పైన వుంది. కాగా బ్లాక్ హాక్ హెలికాప్టర్ శిక్షణా హెలికాప్టర్ అని అమెరికా ఆర్మీ ప్రకటించింది. ఆ సమయంలో అందులో ముగ్గురు సైనికులు వున్నారని తెలిపింది.

**అదే మార్గంలోకి హెలికాప్టర్ ఎందుకు వచ్చింది ?**

కాగా ఈ ప్రమాదం పట్ల అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు హెలికాప్టర్ ఆ మార్గంలోకి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. విమానం సరైన దిశలోనే వుంది, కానీ కాస్త అటూ ఇటూగా కూడా కాకుండా సరిగ్గా విమానానికి, హెలికాప్టర్ ఎదురు వెళ్ళినట్లుగా కనిపిస్తోందని అన్నారు. పైగా ఆ సమయంలో ఆకాశమంతా కూడా క్లియర్‌గానే వుందన్నారు. హెలికాప్టర్ పైకి, కిందకు లేదా పక్కకు కూడా మళ్లకుండా సరిగ్గా సూటిగా వచ్చిందని అన్నారు. అయినా విమానం కనిపిస్తోందా అని ట్రాఫిక్ కంట్రోలర్లు ప్రశ్నించడానికి బదులుగా ఏం చేయాలో ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ఇదంతా చూస్తుంటే ఇది నివారించదగిన ప్రమాదంగా భావించాల్సి వస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తానే స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని ట్రంప్ అధికారులకు చెప్పారు.

## విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు



(మొదటి తరువాయి)

అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఆన్ ఆపరేట్ (ట్రాన్స్‌ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించింది. ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ అధికారుల బృందం 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. ఈ క్రమంలో గురువారం దిల్లీలో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 400, 120 మెగావాట్ల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్ట్ ముసాయిదాను పంపిస్తే ఒప్పందంపై తగిన పరిశీలన చేసిన త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని భటి ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోఎలక్ట్రిక్ విద్యుత్‌ను మన రాష్ట్రానికి సరఫరా చేస్తారు. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు, భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్, సరఫరా సామర్థ్యం పెంచేందుకు మరింత ఉపయోగపడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం ప్రతిపాదించిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ భేటిలో విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

(మొదటి తరువాయి)

ఆశయాల సాధనలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ కమిషన్ ఛైర్మెన్ నిరంజన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులో గురువారం ఈ కేసు విచారణ జరగాల్సి ఉంది. అయితే రాహుల్‌గాంధీ తరపు న్యాయవాది అస్వస్థతకు గురికావడంతో విచారణను ప్రత్యేక జడ్జి శుభం వర్మ వాయిదా వేశారు. 'రాహుల్ గాంధీ న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అస్వస్థతతో ఉన్నారని, కోర్టు విచారణకు హాజరు కాలేకపోతున్నారని మెడికల్ సర్టిఫికేట్ సమర్పించారు. దీనికి స్పందించిన న్యాయమూర్తి విచారణకు కొత్త తేదీని నిర్ణయించారు' అని బిజెపి నాయకుడు విజరు మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే తెలిపారు. హనుమాన్‌గంజ్‌కు చెందిన బీజేపీ నాయకుడు విజరు మిశ్రా ఈ కేసు వేసిన సంగతి తెలిసిందే. 2018 కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు వేశారు. 2023 డిసెంబర్‌లో రాహుల్ గాంధీపై అరెస్టు వారెంట్ జారీ చేశారు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలో రాహుల్ లొంగిపోవడంతో కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్



(మొదటి తరువాయి)

బెదిరించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఎయిర్‌పోర్టును పేల్చి వేస్తామని బెదిరింపు కాల్ చేశాడు. దాంతో పోలీసు అధికారులు ఎయిర్‌పోర్టులోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో ఫేక్ కాల్‌గా పోలీసులు నిర్ధారించారు. ఫేక్ కాల్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అతను కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని గుర్తించారు. అనంతరం నిందితుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# రాజ్యాధికారం లేకపోవడంతో
# బీసీ డాక్టర్లకు అన్యాయం





## -మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్

**హనుమకొండ /జనవరి 30, తరంగాలు:** రాజ్యాధికారం లేకపోవడంతో బీసీ డాక్టర్లకు అన్యాయం జరుగుతుందని మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ అన్నారు.హనుమకొండలోని ఆఫీసర్స్ క్లబ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అదితిగా కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల డాక్టర్లకు అనేక అన్యాయాలు జరుగుతున్నాయని,ఒక్క మంచి పోస్టులో కూడా ఏ ఒక్క బీసీ డాక్టర్లు లేని పరిస్థితి ఉందని,దీనికంతటికి కారణం బీసీ రాజ్యాధికారం లేకపోవడమే అని,బిసి నేత ,టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.76 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటికి బీసీలకు అధికారం రావడం లేదంటే విభజించి పాలించిన రాజకీయ నాయకులదే అన్నారు.ఇప్పటికీ బీసీలందరూ ఒకటయ్యాం. ప్రతి గల్లీ గల్లీలో వాడవాడలో.. మండల మండలంలో గ్రామ గ్రామాన బీసీలకు జరుగుతున్న అన్యాయం ఎస్పెషల్ గా ఈడబ్ల్యూఎస్ పైన జరుగుతున్న అన్యాయం పైన ప్రతిరోజు చర్చించాలన్నారు.ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు చేసినా ఫిబ్రవరి 2 న బీసీ రాజకీయ యుద్ధభేరి జరిగే తీరుతుందన్నారు. లక్ష మందితో కాదు లక్షలాది మందితో యుద్ధభేరి జరగబోతుందన్నారు. ఈ యుద్ధ భేరి సభ లో డాక్టర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు.ఎందుకంటే ప్రత్యక్షంగానో పరోక్షంగా ప్రతిరోజు కొన్ని వందల మందిని కలిసే డాక్టర్లు వాళ్ళ కులం ఆధారంగా వాళు చైతన్య పరచడం లో ముందుండాలని కోరుతున్నాం. అనంతరం కూరపాటి రమేష్ మాట్లాడుతు..తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిసి రాజకీయ యుద్ధభేరి జరగబోతుందన్నారు.మా డాక్టర్ల తరఫున అందరం పూర్తి మద్దతుగా ఉండబోతున్నాం అని చెప్పారు.ఈ కార్యక్రమం అనంతరం బిసి గర్జన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ యాదవ్,డాక్టర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్,డాక్టర్ కూరపాటి రాధిక,డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ ఎర్రం శ్రీధర్ రాజు,డాక్టర్ అంబటి అజయ్,డాక్టర్ రోహిణి,డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ వరుణ్ బాబు, డాక్టర్ కల్పగిరి సుధాకర్, డాక్టర్ దీప,డాక్టర్ మూర్తి,డాక్టర్ రవి,డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, డాక్టర్ రాము,వడిదల డాక్టర్, నాగేంద్రబాబు, డాక్టర్ శిరీష్, డాక్టర్ ఫిరిష్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో
# వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం





## -గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**వర్ధన్నపేట,30జనవరి,తరంగాలు :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయిందని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు విమర్శించారు. గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు,మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ఓట్లు దండుకొని ప్రభుత్వం గద్దెనెక్కి 420 రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలు అందిస్తామని చెప్పి కేవలం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయడం జరిగిందని ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలు చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేక విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అందరికి అందేలా చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడికక్కడ నిరసనలు చేపట్టి ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుంకరి సాంబయ్య, మాజీ ఎంపీటీసీలు గొడిశాల శ్రీనివాస్, సోడెం నాగయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్ రెడ్డి,ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు,దేవస్థానం మాజీ చైర్మన్లు సిలువేరు కుమార స్వామి యాదవ్,ఏరుకొండ వేణుగోపాల్ రావు,మార్కెట్ డైరెక్టర్ గడ్డల బాలరాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి ఎల్లస్వామి,సీనియర్ నాయకులు బొచ్చు యాదగిరి,చీపురు బిక్షపతి, సుంకరి స్వామి,పిట్టల రాజు,సట్ల సమ్మయ్య, యూత్ నాయకులు బొడ్డుపెల్లి శ్రీకాంత్,అమరవాది రాజు,పల్లె సతీష్,మునుకుంట్ల రాజేష్,సుంకరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**
అరుణోదయ సాంస్కృతిక సమైక్య 1974న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో అరుణోదయ సంస్థ ఆవిర్భావించింది నాటి నుండి నేటి వరకు అనేక ప్రభుత్వలు ప్రజావ్యతేరేక విధానాలు, రాజ్య హింస కు వ్యతేరేకంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో అనేక పోరాటలు నిర్వహించడం జరిగిందని. అలాంటి సంఘము ఇటీవల పది సంవత్సరాలు విడివిడిగా పనిచేసాయని అలాంటి సంస్థలు రెండు భావస్వరూప్యత అనుగుణంగా పలుమార్లు చర్చలు జరిపి ఫిబ్రవరి 5న,విలీన సభను నిర్వహిస్తుందని, దాని సంబందించిన కరపత్రలను మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేసారు. అనంతరం అరుణోదయా సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఆద్యక్షులు కుక్కముడి యాకయ్య,లకావత్ తారచంద్,జిల్లా ప్రధానకార్యదర్శి చారి హరీష్ మాట్లాడుతూ...విషపు ప్రచారాన్ని ఈకతో జామకాట్టి విప్లవన్ని బతుకంతా రగిలిస్తుందని వారు అన్నారు ఈ విలీన సభను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులూ, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో బట్టు



నాగేశ్వరరావు, నేతకాని రాకేష్, మాదారపు నాగరాజు, తెల్లబోయిన కృష్ణ,నూకల మహేష్, కవిత తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 30,(తరంగాలు):**



మండల కేంద్రంలోని వడ్డెగూడెం జఫర్గడ్ గ్రామంలో ఉన్నటువంటి గాంధీజీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలనేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలనేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమేశ్వర్ అశోక్. శ్రవణ్ కుమార్ సోమన్న నాగరాజు సంతోష్ శ్రీనివాస్. రాజు. చలమయ్య. కృష్ణమూర్తి రాజకుమార్ పట్టురి రవి రామయ్య. సతీష్ పాల్గొన్నారు

# కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి కొత్తపల్లి రవి,బిళ్ళకంటి సూర్యం.తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న,లు డిమాండ్ చేశారు. టీ యూ సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించి మేనేజర్ శ్రీధర్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు చెప్పిన నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెల 10న తారీఖున ఇస్తూ 26000 వెయ్యిలు ఇవ్వాలని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికుల జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకుంటున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మహేందర్,రాష్ట్ర నాయకులు రాములాల్, పుచ్చకాయల శ్రీనివాస్ ఉపేందర్, సోమయ్య, చిన్న యాకయ్య తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.స్పందించిన మేనేజర్ ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ ఏఈ ఏడి



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 30,(తరంగాలు):**
గత ఆరు నెలల క్రితం మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతుల బావల వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫారం దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయంపై సంబంధిత కరెంటు ఏఈకి విన్నవించడం జరిగింది. సంబంధిత అధికారులు రైతులకు మరల ట్రాన్స్ ద్వారా బిగిస్తామని బిగించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతులు యాతం సమ్మయ్య, బక్కం సతీష్ రైతుల రైతుల యొక్క సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు, రైతులకు మోటార్లకు సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ఫారం యొక్క కాపర్ తీగను దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయాన్ని సంబంధిత జఫర్గడ్ కరెంటు ఏఈ, డివిజన్ ఏడికి రైతులు విన్నవించడం జరిగింది. ఇట్టి విషయంపై ఏఈ, ఏడి మరలా మీకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగిస్తామని చెప్పడం జరిగింది. ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న, ఏఈ, ఏడి వెంటనే , రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి జఫర్గడ్ సబ్స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వడ్లకొండసుధాకర్, యాతం, సమ్మయ్య,బక్కం సతీష్, గాదె నాగయ్య.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి,30 జనవరి, తరంగాలు :** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని,మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామం ,సంగెం మండలం చింతలపల్లి మండలాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని,గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు వెంకటస్వామి, రాజ్కుమార్,కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన ప్రముఖులు





**పర్వతగిరి, (జనవరి30) తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు యొక్క అత్తగారు గుండారపు అమృతమ్మ యొక్క దశదినకర్మ గురువారం వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, శ్రీనగర్ ఎమ్మెస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద నాగేశ్వరరావు, ఆర్డిఎఫ్ విద్యాసంస్థల అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్ రావు హాజరై గుండారపు అమృతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మానిశేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# జాతిపిత మహాత్మా గాంధీ మనకు ఆదర్శం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు**



**పర్వతగిరి (జనవరి 30)తరంగాలు:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అహింస అనే తన ఆయుధంతో తెల్లవారిని భారతదేశ నుండి తరిమికొట్టిన మహోన్నతమైన వ్యక్తి అనీ, ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్య రగిలించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన మహాత్ముడు మనందరికీ ఆదర్శమన్నారు.మహాత్ముడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం డైరెక్టర్లు దారం పూర్ణచందర్, బందెల వెంకన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బొట్ల వీరస్వామి, సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు,మార్కండేయ,సురేందర్ రావు,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,జంగ సాంబయ్య, పోకల శంకర్, బోట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,సభ్యులు పాల్గొన్నారు.

# టైపిస్ట్ టు తహశీల్దారుగా నేడు పదవి విరమణ







**-గత ముప్పై ఆరు సంవత్సరాలుగా ప్రజలకు-ప్రభుత్వానికి సేవలందించిన మహిళా తహసిల్దార్.**

**-ఇటు ప్రజలు - అటు ప్రభుత్వాన్ని వర్సెస్ కుటుంబాన్ని ఈ మూడింటిని సమర్ధవంతంగా నడిపిన మహిళ తాహశీల్దారు మిట్టపల్లి భద్రకాళీ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ అనేది సహజమే కానీ అందులోని అపజయాలు - విజయలే ఈ మహిళా




ఉద్యోగినే ఆదర్శం..సీనియర్ జర్నలిస్టు అందిస్తున్న ప్రత్యేక కథనం.ప్రభుత్వ ఉద్యోగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొనిజర్ల మండల కార్యాలయంలో టైపిస్ట్ గా 02/02/1987 టు తహశీల్దార్ గా 31/01/2025 ఉద్యోగ పదవి విరమణ..కుటుంబ నేపథ్యం తల్లిదండ్రులు రాములు సక్కుబాయి దంపతులకు ముద్దుల కుమార్తె మిట్టపల్లి భద్రకాళి ఖమ్మం జిల్లా వైరాలో జన్మించారు.వీరు వైశ్య కుటుంబానికి చెందినవారు జననం 20/01/1964 బాల్యం చదువు డిగ్రీ వరకు చదువుకొని ఉద్యోగంలో చేరారు.వివాహం 1987లో(వడియాల భద్రకాళి - భర్త వెంకయ్య బాబు)తో జరిగింది.వీరికి ఇద్దరు కుమారులు ఉదయ్, దీపక్ ఇద్దరూ సాఫ్ట్వేర్ ఇంజనీరులె.పుట్టింది వైశ్య కుటుంబంలోనైనా మచ్చలేని మహిళా గా టైపిస్ట్ ప్రభుత్వ ఉద్యోగం సాధించి తహశీల్దారుగా ఉద్యోగ విరమణ చేస్తున్న వడియాల భద్రకాళి మొదటగా కొనిజర్ల మండల కార్యాలయంలో టైపిస్టుగా 02/02/1987 ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో పదిహేను సంవత్సరాలు టైపిస్ట్ టు సీనియర్ అసిస్టెంట్ గా ఆపై డిప్యూటీ తహశీల్దారుగా ఖమ్మం రెవిన్యూ డివిజనల్ కార్యాలయం అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు డిప్యూటీ తహశీల్దారుగా అనంతరం నాలుగు సంవత్సరాలు విజిలెన్స్ అండ్ పోస్ట్ మెంట్ తహశీల్దారుగా హైదరాబాదులో పనిచేసిన అనంతరం అంచలంచలుగా ఎదుగుతూ ఇల్లందు పనిచేసిన అనంతరం దమ్మపేట తహశీల్దారుగా పనిచేస్తూ కలెక్టర్ హనుమంత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అనంతరం అన్నపురెడ్డి మండల తహశీల్దారుగా పనిచేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ గా అవార్డు అందుకున్నారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి తహశీల్దారుగా అనంతరం ఖమ్మం జిల్లా చింతకాని మండలం తహశీల్దారుగా పనిచేసి మహబూబాబాద్ జిల్లాకు గత సంవత్సరం సాధారణ బదిలీల్లో భాగమై విధుల్లో చేరి సమీకృత కార్యాలయంలో ధరణి సెక్షన్ సూపరిండెంట్ గా విధులు నిర్వహించి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకొని ఆదర్శంగా నిలిచిన మహిళా పై ప్రత్యేక కథనం.

# ఢిల్లీలో మహాత్మా గాంధీకి నివాళులర్పించిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**న్యూఢిల్లీ, 30జనవరి, తరంగాలు :** ఢిల్లీలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్ సీమపురి నియోజకవర్గ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీ ఎలక్షన్ లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ కావాలంటూ వారి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. సీమపురి నియోజకవర్గ అభ్యర్థి రాజేష్ లిలోతియా భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవని మరువలేనివన్నారు. బ్రిటిష్ వాళ్లు మన దేశం వచ్చి మన పూర్వీకులను హింసిస్తూ చిత్రవధ చేస్తూ వారి పెత్తనాన్ని సాగిస్తూ వారి ప్రభుత్వాన్ని ఇక్కడ ఏర్పాటు చేసి మనపై అజమాయిషి చెలాయిస్తున్న సమయంలో మహాత్మా గాంధీ అహింసే



ఆయుధంగా చేసుకొని భారతదేశం అంతట స్వాతంత్రం మనకు రావాలంటూ అహింసాహితంగా పోరాటాలు చేయాలంటూ పిలుపునిచ్చి ఒకతాటిపై వారిని తీసుకువచ్చి వారిని చైతన్యవంతులు చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు,



మరువలేని మహానుభావుడు భారతదేశానికే పితామహుడైన మహాత్మా గాంధీ కి ఇవే మా నివాళు లు అంటూ రామకృష్ణ చెప్పుకొచ్చారు.

# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**పర్వతగిరి,(జనవరి 30) తరంగాలు :** భారతీయ రాష్ట్ర సమితి మరియు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు పర్వతగిరి మండలంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా, జాతిపిత విగ్రహానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు పూల మాల వేసి,నివాళు లు అర్పించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతపట్ల సోమేశ్వర్ రావు మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో ఓట్లు దండుకొని, ప్రభుత్వం గద్దెనెక్కి ఈ రోజు వరకు ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీల పథకాన్ని ప్రజలకు అందిస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అందచేయలేక వైపల్యం చెందిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి అందరి లబ్ధిదారులకు లబ్ధి



పత్రాలు అందిస్తామని చెప్పి ఇవాళ కేవలం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయడం, చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేక విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అందరికి అందేలా చేయాలని లేని పక్షంలో అధికార పార్టీని ఎక్కడికి అక్కడ ఎండా కడదామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మండల వైస్ ప్రెసిడెంట్ చింతల శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్,మండల రైతు విభాగం అధ్యక్షులు వెంకటరాజు, సోమారం గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జంగిలి యాకయ్య, మండల మహిళ నాయకురాలు శశిరేఖ, కుమార్ దేవా ఫర్టిలైజర్,నాగుల బాబు,సదానందం, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బద్రు నాయక్,సోషల

# విజబుల్ పోలీసింగ్ తో నేరాల నియంత్రణ





-నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చెయ్యాలి
-చోరీ కేసుల్లో నిందుతుల కట్టడికి,చోరీ సొత్తు రికవరీకి ప్రత్యేక బృందాలు
-ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి, పోక్సో, పెండింగ్ కేసుల్లో విచారణ వేగవంతం
-సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు
-నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 30(తరంగాలు) ఖమ్మం :**
నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్,నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.గురువారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు,విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేరం జరిగిన ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ,కేసు నమోదు,నిందితుల అరెస్టు,దర్యాప్తు,ఛార్జిషీటు దాఖలు,కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అన్నారు.దొంగతనాల నియంత్రణ,చోరి సోత్తు రికవరీ,పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో,పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ..రాత్రి గస్తీ పెంచాలన్నారు.అదేవిధంగా బస్టాండ్లలో,ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలులో చేయాలని సూచించారు.దర్యాప్తు పూర్తయిన కేసులలో చార్జ్‌షీట్లు ఏవిధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి,కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా ఏసీపీ లు చర్యలు తీసుకోవాలన్నారు. అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి పక్క సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం,మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల,ఆర్ధిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్,కోన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.పెండింగ్ అట్రాసిటీ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు,గ్రేవ్,నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసులపై తదితర అంశాల పై సమీక్ష నిర్వహించి కేసులు సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ అ?డ్మీన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు,ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సర్వర్, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురిజాల గ్రామ పంచాయితీ సిబ్బందికి నిరంతరం దుస్తులు,చీరల అందజేతకు శ్రీకారం

-కుమారుడు అర్జున్ పుట్టినరోజున ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన వేణు, చైతన్య దంపతులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 30,(తరంగాలు)**
తమ పిల్లల పుట్టిన రోజున ఒక మంచి కార్యక్రమం చేయాలని నిశ్చయించుకున్నారు నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గొలనకొండ వేణు,చైతన్య అనే దంపతులు.ఎక్కడో ఆ కార్యక్రమం చేయడం ఎందుకని తమ గ్రామానికి నిత్యం సేవ చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి యేటా దుస్తులు, పట్టు చీరలు అందజేసి సన్మానం చేయాలనుకున్నారు.శుక్రవారం తమ కుమారుడు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి గ్రామ పంచాయితి సిబ్బందిలో ఒకరైన చిర్ర కళమ్మకు పట్టు చీర అందజేసి,మిగతా సిబ్బందిని శాలువాలతో సన్మానం చేసి స్ఫూర్తిగా నిలిచారు.వేణు,చైతన్య దంపతులకు ముగ్గురు పిల్లల పుట్టినరోజులకు ప్రతి యేటా ముగ్గురు గ్రామ పంచాయితీ సిబ్బందికి నిరంతరం పట్టు చీరలు,దుస్తులు పంపిణీ చేయబోతున్నట్లు వారు అరుదుగా ప్రకటించారు.గ్రామ పంచాయితీలో మొత్తం 9 మంది సిబ్బందిలో 4 గురు మహిళలు,5 గురు పురుషులు ఉన్నారు. వారందరికీ నిరంతరం ప్రతి యేటా దుస్తులు పంపిణీ చేస్తామన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలో గురిజాల గ్రామ పంచాయితి సిబ్బంది కడగండ్ల నర్సయ్య (చిన్ని),కుమ్మరికుంట్ల సదానందం, పాముసూరి రవి, ఆముదాల రాంబాబు (రాము),దౌడు పద్మ,చిర్ర కళమ్మ, పాఖాల రేణుక, చిన్నపెల్లి లత,తుప్పతుర్తి గణేష్ లు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో మధ్యాహ్న భోజన పథకం

-కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహణ



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులకు మధ్యాహ్న భోజనము కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అజీజ్ బేగ్ మాట్లాడుతూ వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు వేం పురుషోత్తం రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి జ్ఞాపకార్థం ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసముద్రం ప్రాంతం విద్యాభివృద్ధి, వనరుల అభివృద్ధి మరియు సర్వతోముఖాభివృద్ధికి దిశగా కృషి చేస్తున్నారని, ముఖ్యంగా దూరప్రాంతాల నుండి కళాశాలకు హాజరయ్యే గిరిజన బాలికల విద్యాభివృద్ధి దృష్ట్యా మధ్యాహ్న భోజన కార్యక్రమం కోసం 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, అలాగే వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్,తేరాల వీరభద్రం, పోలేపల్లి వెంకట్ రెడ్డి, పోలేపాక నాగరాజు,డి. ప్రవీణ్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు, వి.కృష్ణ ప్రసాద్, వి.రమేష్ బాబు, ఓ చంద్రప్రకాష్, కే.వీరన్న, సంతోష్ కుమార్, కొమ్మాలు, బాలకృష్ణ,సాంబరాజు,రామచందర్,సంతోష్ కుమార్, సధాకర్ మరియు కార్యాలయ సిబ్బంది వేణు, నరేష్ కుమార్, వాహబ్, లీల, నరేష్ కుమార్, అలివేలు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.దాతల సహకారంతో మధ్యాహ్న భోజన పథకం

# ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది.



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 30,(తరంగాలు):**
జనగామ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన వివిధ అవార్డు ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేయడంలో జఫర్గడ్ మండల తరపున మండల ప్రత్యేక అధికారి డా వై రాధా కిషన్ , ఎం ఆర్ ఓ శంకరయ్య , ఎంపిడిఓ చిదురాల సుమన్ ,ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. మండలం నుండి ఉత్తమ ఉద్యోగులుగా సూపరింటెండెంట్ గట్టు శ్రీనివాస్ , ఉప్పుగల్ పంచాయతి కార్యదర్శి పూజారి సమ్మయ్య, రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ రమ్య, ప్రశంసా పత్రాలు పొందడం జరిగింది.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, కొమిరెళ్ళి రాంరెడ్డి, తాజామాజీ ఎంపిటిసి మిర్యాల వెంకటేశ్వర్లు గుప్తా,ఆత్మకూరు(ఎం)కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగానీ మల్లేశం గౌడ్, మాజీ ఎంపిటిసిలు కట్టేకోల హనుమంత్ గౌడ్, కందడి అనంత రెడ్డి,మండల కాంగ్రెసు పార్టీ నాయకులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,మూరారిశెట్టి మల్లేశం గుప్తా, మూరారిశెట్టి వెంకటేశ్వర్లు గుప్తా, రాచమల్ల కృష్ణ,యాస మురళీధర్ రెడ్డి, తొండల అనిల్, కిరణ్, నవీన్, వెంకటేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కెహేచ్ఛఆర్ ఫౌండేషన్ నుంచి మృతుడు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొంగరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మరియు తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మృతుని పార్ధివ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కొప్పుల హరిదీప్ రెడ్డి కెహేచ్ఛఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 రూపాయల నగదు సహకారం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మజ్జిగ రాంబాబు, గర్ధసు లింగయ్య, నాతి స్వామి, ఎలిమినేటి తిర్మల్ రెడ్డి, మల్గా బీరయ్య, బూడిద వెంకన్న, అబ్బాసాయిలు, గట్టు శంకర్, కోరే శ్రీను, ఎలిమినేటి వెంకటేశ్వర్లు, మజ్జిగ నరేష్,యాస మహేందర్, మల్గ క్రాంతి,ఎండీ హైమద్, పంజాల రాజు, గడ్డం సతీష్, ఎలిమినేటి మత్స్యగిరీ,నాతి వినయ్,ఎండీ యూనస్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన గురువారం కేసముద్రం పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కేసముద్రం మండలంలోని ఉద్యమకారుల పాత్ర గురించి ఒక పుస్తకం ముద్రిస్తున్నామని, తెలంగాణ తొలిదశ మరియు మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ యొక్క బయోడేటా, ఉద్యమంలో పాల్గొన్న ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్ లు , పూర్తి వివరాలు రాసి ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ 15.02.2025 రోజు లోగా అందించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు పి.సి.సి. సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కన్న యాకయ్య, అల్లం వెంకన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేంద్రం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జాతిపిత గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. గాంధీజీ అహింసా విధానాన్ని ఆచరిస్తూ వారి ఆశయాలను నెరవేర్చడానికి అందరూ కలిసి ప్రపంచంలోనే భారతదేశాన్ని శాంతియుత దేశంగా నిర్మించాలని ఈ సందర్భంగా కోరుతూ భారతదేశ స్వాతంత్రంలో వారి యొక్క ముఖ్య భూమికను రాబోయే తరాలకు తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దసురునాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయ్యు ఖాన్, చింతకుంట్ల యాదగిరి, జిల్లా నాయకులు చిలువేరు సమ్మిగౌడ్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం. శ్రీనివాస్ రెడ్డి , మహిళ పట్టణ అధ్యక్షురాలు ప్రభురాణి, విజేందర్ రెడ్డి, తరాల వీరేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రియాజ్ ఖాన్, ఎండి తాజుద్దీన్, కొండా సురేష్, తరాల సుధాకర్, బలిశెట్టి వెంకటేష్, సామల నరసయ్య, అల్లం నిరంజన్, నవాజ్, పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మధ్యాహ్న భోజన పథకం

-కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహణ



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులకు మధ్యాహ్న భోజనము కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అజీజ్ బేగ్ మాట్లాడుతూ వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు వేం పురుషోత్తం రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి జ్ఞాపకార్థం ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసముద్రం ప్రాంతం విద్యాభివృద్ధి,వనరుల అభివృద్ధి మరియు సర్వతోముఖాభివృద్ధికి దిశగా కృషి చేస్తున్నారని,ముఖ్యంగా దూరప్రాంతాల నుండి కళాశాలకు హాజరయ్యే గిరిజన బాలికల విద్యాభివృద్ధి దృష్ట్యా మధ్యాహ్న భోజన కార్యక్రమం కోసం 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారన్నారు.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, అలాగే వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్,తేరాల వీరభద్రం, పోలేపల్లి వెంకట్ రెడ్డి, పోలేపాక నాగరాజు,డి. ప్రవీణ్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు, వి.కృష్ణ ప్రసాద్, వి.రమేష్ బాబు, ఓ చంద్రప్రకాష్, కే.వీరన్న, సంతోష్ కుమార్, కొమ్మాలు, బాలకృష్ణ, సాంబరాజు, రామచందర్,సంతోష్ కుమార్, సధాకర్ మరియు కార్యాలయ సిబ్బంది వేణు, నరేష్ కుమార్, వాహబ్, లీల, నరేష్ కుమార్, అలివేలు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో గురువారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఈరోజుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయిన ఇప్పటివరకు ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం ప్రసాదించాలంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

-బారాస నాయకులు గాంధీ విగ్రహాన్ని అపవిత్రం చేశారు
-యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసముద్రం పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ మాట్లాడుతూ 1,200 మంది విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణను సర్వం దోచుకుని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని అన్నారు.తల్లి సోనియాగాంధీ బిక్ష వలనే కేసీఆర్ ముఖ్యమంత్రి,వారి కుటుంబం మంత్రులు అయ్యారు అని తెలిపారు.10 సంవత్సరాల పాలనలో ఒక్క పేదవాడికి ఇల్లు,రేషన్ కార్డులు,కౌల రైతులకు గుర్తించలేదు కానీ పెద్ద పెద్ద భూస్వాములకు రైతు బందు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. పది సంవత్సరాలు పాలించి ఏం చేయని బారాస నాయకులు ఒక సంవత్సరంలోనే అన్ని చేయాలని చెప్పడం వాళ్ళ సిగ్గులేని తనాన్ని, వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు.అదేవిధంగా అనేక అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం,దళితుని ముఖ్యమంత్రి,దళితులకు మూడెకరాల భూమి,కేజీ టు పీజీ,కెసిఆర్ ఉచిత హామీలు ఇచ్చి రైతులను నిట్టనిలువుగా మోసం జేసి లక్ష రుణమాఫీ,ఉచిత ఎరువులు,పంట నష్టపరిహారం,కనీస మద్దతు ధర ఇవ్వకుండా రైతులకే బేడీలు వేసిన ఘనత బారస పార్టీది అని ధ్వజమెత్తారు. కేసముద్రం పట్టణ 420 బారాస పార్టీ నాయకులు సిగ్గులేకుండా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి ఆపవిత్రం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ఆరు గ్యారంటీ లను అమలు చేశామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామరకొండ ప్రవీణ్, మాజీ సర్పంచ్ సాంబయ్య,తరాల సుధాకర్, ఎండి తాజోద్దీన్, ఎండి నవాజ్, బదవత్ శంకర్, అల్లం నిరంజన్,ఎండీ నయీం,తోట సుధాకర్,పిల్లి రమేష్,బాధ్య,బల్మోహన్, పరకాల కుమార్,భూక్యా అరుణ్, ఎండీ రఫీ,గుగులోత్ మహేష్,జల్లి, ఎండీ చాంద్ పాషా,ఎండీ సమీర్, కే హరి కృష్ణ,అభి, భూక్య దుశాంత్, సంజు, మహేందర్, సిద్దు, అజిత్, రంగా, తరుణ్, ఎండీ నూరోద్దీన్,వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు లో జరిగిన ఎమ్మార్పీఎస్ భారీ సంఘీభావ ర్యాలీ






-వర్గీకరణకు మద్దతుగా ర్యాలీ లో పాల్గొని,సంఘీభావం తెలిపిన అఖిల పక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు
-అఖిల పక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్
-ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు.- వెయ్యి గొంతుల సభను జయప్రదం చేయండి

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 30(తరంగాలు)**
కల్లూరు టౌన్ : పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టినా వెయ్యి డప్పులు - లక్ష గొంతులు సభ విజయవంతానికి కల్లూరు పట్టణం లో ఎమ్మార్పీఎస్ బారీ సన్నాహక ర్యాలీ జరిగింది.ర్యాలీలో అఖిలపక్ష పార్టీల నేతలు,వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ.... సుప్రీం కోర్టు ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, గత ప్రభుత్వాలు సాక్షాత్తు మూడు సార్లు అసెంబ్లీల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో మొదట అమలు చేస్తామన్న వర్గీకరణకు అడ్డు పడుతున్న శక్తులేవ్వరో ముఖ్యమంత్రి మీడియా సాక్షిగా తెలియచేయాలని డిమాండ్ చేశారు.మేము ఏ పార్టీలకు వ్యతిరేకం,అనుకూలం కాదని న్యాయమైన డిమాండ్ కొరకు 30 ఏళ్ళుగా శాంతియుత పోరాటం చేస్తున్నామని అన్నారు. వర్గీకరణ చేసి దళితుల్లో ఉన్న 58 కులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాద్ కు ప్రతి మాదిగ డప్పు తో హైదరాబాద్ చేరుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు బి అర్ ఎస్ నుంచి మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్,సీనియర్ నాయకులు డా,,లక్కీనేని రఘు, టీడీపీ జాస్తి శ్రీనివాసరావు,బాణోత్ చిట్టిబాబు,న్యూ డెమోక్రసీ మాస్ లైన్ డివిజన్ నాయకులు అవుకు వెంకన్న, కమ్మ సంఘం మండల నాయకులు మద్దినేని రాధాకృష్ణ,మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఆలీ,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు దర్మ సోత్ దశరథ్ నాయక్,నంద నాయక్,గౌడ సంఘం దార్ల నరసింహారావు,వివిధ కులాసంఘాల నాయకులు,ఎమ్మార్పీఎస్,ఎం ఈ ఎఫ్,ఎమ్మెస్ ఎఫ్ పట్టణ,మండల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు,శాంతి నగర్ యూత్,కాలనీ ప్రజలు,మహిళలు,డప్పు కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అడవి దున్న సంచారం



-మండల పరిషత్ అధికారులకు సమాచారం ఇచ్చిన గ్రామ పంచాయతీ అధికారులు
-రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని పెసర్ల బండ దగ్గర ఉన్న అరకు తోటలోకి అడవి దున్న గురువారం రోజు సంచారిస్తూ హల్ చల్ చేసింది. అక్కడే ఉన్న ఓ రైతు చూసి మండల అధికారులకు సమాచారం చేరవేయాగా వారు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.విషయం తెలుసుకున్న డిస్ట్రిక్ ఫారెస్ట్ అధికారి పద్మజ మాట్లాడుతూ పల్లెర్ల, రాఘవాపురం, నర్సాపురం గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని ప్రజలకు తెలిపారు.అడవిదున్నని సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్తామని అన్నారు.రైతులు తమ వ్యవసాయ పొలాల దగ్గర విద్యుత్ షాక్ ఏర్పాట్లు చేయొద్దని ఒకవేళ ఎవరైనా చేస్తే వెంటనే తొలగించాలని తెలిపారు. భువనగిరి రేంజ్ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలనుండి కనపడలేదు అడవి దున్న ఇప్పుడు కనిపించడం జరిగింది. ప్రజలు జాగ్రత్తగా తమ వ్యవసాయ బావి దగ్గరకి చూసుకుంటూ పోవాలి గ్రామ ప్రజలు మాకు సహకరించగలరు అని అన్నారు.చుట్టూ పక్కల ఉన్న గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో అడవి దున్న చుడానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)బిట్ అధికారి ఎస్ కిష్టయ్య,మండల పరిషత్ అధికారి లోకేశ్వర్ రెడ్డి,గ్రామ సెక్రటరీ నరేష్, చౌటుప్పల్ రేంజ్ అధికారి సతీష్ బాబు, ఫారెస్ట్ అధికారులు, నజియా, కళ్యాణి, మీరాజ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# అంగన్వాడీ కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి





**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.శ్రీజ**
**-గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి**
**-ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి**
**-మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 30(తరంగాలు) ఖమ్మం :**
జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మహిళా,శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పోషణ అభియాన్,ప్రీ స్కూల్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, లబ్ధిదారుల వివరాలు, అనీమియా నివారణ మొదలగు వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకొని ఖమ్మం అర్బన్, రూరల్, తిరుమలాయపాలెం, మధిర, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి సిడిపిఓలు,సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ఖమ్మం జిల్లాలో సంక్షేమ శాఖ పరిధిలో తక్కువ పని తీరు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,అంగన్వాడీ టీచర్ల హాజరు, పనితీరును రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్,చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని,పిల్లల ఎదుగుదలను వంద శాతం మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని,గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పోషణ లోపంతో ఎత్తు తక్కువ,బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని,వారి కోసం నిర్దేశించిన సూపర్వైజ్డ్ సప్లిమెంట్ ఫీడింగ్ చేస్తూ,ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, న్యూట్రిషన్, పిల్లలకు సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా మంజూరు చేసిన టాయిలెట్స్,ఇతర మౌళిక వసతుల కల్పన,మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.

# ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-నీటి వనరుల ఆక్రమణ,భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 30(తరంగాలు) ఖమ్మం :**
ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ,భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.... మున్నెరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని,మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని,వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని,రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్,టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు,ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్,రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చాలంటూ గాంధీ విగ్రహానికి వినతి



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేసి మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలు కానీ హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు.డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందనీ, వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి,అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.ప్రజలను హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,నల్ల కిరణ్, రఫీ,బానోత్ తార సింగ్, బుర్ర కుమార్ స్వామి,బానోత్ వెంకన్న, దేవేందర్,రాజేష్, రాజు, తరుణ్,శీను, సురేష్, అలసరి శ్రీను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం రోజు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం





**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యార లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం, సూపర్వైజర్ సాంబులమ్మ, ఏఎన్ఎం మమత, ఆశవర్కర్ అలివేలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపూరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏఎన్ఎం రాచమల్ల రజిత శ్రీహరి కుష్టి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ సెక్రటరీల ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశం



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గురువారం రోజున తెలంగాణ పంచయతి సెక్రటరీల ఫెడరేషన్ (టిపీఎస్ఎఫ్) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా కమిటీకి అత్మకూరు (ఎం)మండలం నుంచి జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శి అంబోజు శేఖర్ కి , కార్యవర్గ సభ్యులుగా ఎస్కే హనీష బేగం ఎన్నికైనారు. వీరిద్దరూ ఎన్నికైన సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం తరుపున మండలం నుండి ఎన్నికైన సభ్యులకు హర్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ నాయక్ ను ఘనంగా సన్మానం

**-శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్**



**కేసముద్రం, జనవరి 30, (తరంగాలు)**
గురువారం కేసముద్రం స్టేషన్ లో కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవలే ఎన్నికైన మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అందరి సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎర్రం శెట్టి అశోక్ కుమార్,తరాల వీరేష్ యాదవ్,యువజన నాయకులు రియాజ్ ఖాన్,బాసంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాలర్పించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరులైన ఎందరో మహానుభావుల అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30 న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు.స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాద్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ మధుమోహన్, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎస్సై కృష్ణయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నేటి సామాన్యుడు దిన పత్రిక క్యాలెండర్ ని ఎస్సై కృష్ణయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తున్న నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యాన్ని , విలేకర్లని అభినందించారు . నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని అన్నారు . డ్రగ్స్ , సైబర్ నేరాలపై ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని నేటి సామాన్యుడు దిన పత్రిక ద్వారా మరోక్కసారి మండల ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు . నేటి సామాన్యుడు దిన పత్రిక బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ , టీ జే యూ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , నేటి సామాన్యుడు దిన పత్రిక ప్రతినిది గుర్రం మల్లేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పిఏసీఎస్ వైస్ చైర్మన్ గందముల జహంగీర్



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ గంధముల జహంగీర్,ఇందిరా క్రాంతి పథకం వి బి కే నాగభూషణం, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలంలు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పిఏసీఎస్ వైస్ చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ అంహిసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయిన చేదించవచ్చుని నిరూపించి వలసవాదుల చెరనుండి ఆఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన మహాత్మాగాంధీ. ఈరోజు ఆ మహాత్ముడు అసువులు బాసిన రోజు అందుకే వర్ధంతిని వారి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటున్నామని అన్నారు.

# ఓ మహాత్మ





**-ఈఅసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు,జ్ఞానోదయం కలిగించు**

**-ఈదద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 30(తరంగాలు) ఖమ్మం :**

టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం నాటికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తవుతుంది కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ వరకు హామీలు అమలు చేయలేదు.అందుకు నిరసనగా ఈరోజు జనవరి 30న అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేయమని మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు ఖమ్మం నియోజకవర్గం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్,జె,సి కృష్ణ, మీడియాతో మాట్లాడుతూ...గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి వారి ఆశయాలు స్ఫూర్తిగా,టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాం.సబ్బండ వర్గాల సంక్షేమ లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాము.నేడు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటుంది మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు.ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలతో కాలం వెళ్లదీస్తున్నారు.మీ అబద్ధపు హామీలు నమ్మిన ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో రోజుకు రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. ఇక రైతుల విషయానికొస్తే రైతు భరోసా కు 15000 రైతు కూలీలకు ?12,000 ఇప్పుడు రైతు భరోసా 12000 అంటూ ఒకసారి సంక్రాంతి మరోసారి జనవరి 26 ఇస్తామని ఇప్పుడు మళ్లీ మార్చి 31 అంటున్నారు.రైతు కూలీలకు 12,000 అన్నది పెద్ద బూటకం అప్పుడు రైతుబంధు 10000 బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజుల గడుస్తున్న రైతు భరోసా ఇవ్వలేదు.రైతుబంధు సంవత్సరానికి రెండు విడతలుగా క్రమం తప్పకుండా ఎకరాకు పదివేలు చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లో జమ చేసిన ఘనత మా కేసీఆర్ ప్రభుత్వానిది.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీల వైఫల్యాలను ఎండ కట్టాలి 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతు కోసిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము.దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు అవే కన్నీళ్ళలో చిక్కుకొని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కార్కు 420 హామీలు అమలు చేసే బుద్ధినివ్వాలని మిమ్మల్ని స్వయంగా ప్రార్థిస్తున్నాం బాపు అంటూ వారికి వినతి ఇవ్వటం జరిగింది.తప్పకుండా ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చేంతవరకు ఈ ప్రభుత్వం వెంట నిత్యం పడుతూనే ఉంటామని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజల మద్దతుతో ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎస్ కె.మక్బుల్,స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, బొమ్మెర రామ్మూర్తి,కార్పొరేటర్ బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు,భోజట్ల రామ్మోహన్,డోన్ వాన్ రవి,మాజీ కౌన్సిలర్లు కొప్పెర నరసింహారావు,దడాల రఘు,మూడో పట్టణ యూత్ కన్వీనర్ మాటేటి కిరణ్,నగర ప్రచార కార్యదర్శి షకీన,రెండో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్,రెండో పట్టణ యూత్ కన్వీనర్ బలుసు మురళీకృష్ణ, ఉద్యమకారుడు బురాన్,షేక్ ఉస్మాన్,తోడేటి లింగరాజు, మేరీ,పిల్లుట్ల కృష్ణ,బాసెట్టి ఫణి కృష్ణ, దండుగుల రాంబాబు, నారమళ్ళ వెంకన్న, నన్నే, నారపోగు వెంకటేష్, పోలెపొంగు వెంకట్,పిట్టల తిరుమల్, నాగరాజు, కూచిపూడి కిషోర్,నామవరపు సతీష్, దేవరకొండ నాగేశ్వరావు, ఊర్మిళ రంగరాజు,మాదవి,ఆలకుంట్ల రవి,ఎల్లయ్య,బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి





**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని తన చాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు 40 కేంద్రాలు, థియరీ పరిక్షలు 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. థియరీ పరీక్షలకు గాను జిల్లాలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 4392 మంది రెండవ సంవత్సరంలో 4910 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ కృష్ణవేణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి డి.ఎం. ఎం. శివప్రసాద్, విద్యాశాఖ ఎ.సి.జి.ఈ ఎం. శ్రీరాములు,పోస్టల్ అధికారి గోపాలకృష్ణ, మునిసిపల్ డి.ఈ సి.హెచ్. ఉపేందర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారి బి. రాజ్యలక్ష్మి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిచ్చ నాయక్ చిత్రపటానికి నివాళులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

తెలంగాణ ఉద్యమకారుడు భారాస నాయకులు బాణోత్ రవికుమార్ తండ్రి బిచ్య నాయక్ ఇటీవల స్వర్గస్థులవగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామం రేగడితండాలో వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు భారస మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కవిత మాలోత్.భారాస నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి పర్కాల శ్రీనివాస్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ యళ్ళ మురళీధర్ రెడ్డి మహబూబ్ పాషా సంపత్ రావు సురేందర్ పొన్నాల యుగేందర్ నారాయణ సింగ్ భారాస పార్టీ నాయకులు తదితరులు.



తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా 420 హామీల పైన గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేత

### -అందచేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ , కేటీఆర్ ని విమర్శించే హక్కు కోమటిరెడ్డికి లేదు,అరు గ్యారంటీ లా అమల్లో ప్రభుత్వం విఫలం. కాంగ్రెస్ పార్టీ తెలంగనలో అధికారం చేపట్టి ఎడాది గడుస్తున్నా అరు గ్యారంటీలని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది. భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని తెలిపారు.కొన్ని రోజులు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని.కొన్ని రోజులు హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ ప్రజలకు ఇస్తానన్న హామీలను పక్కన పెట్టి ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్న రేవంత్ సర్కర్. ఒకటో తారీఖున జీతాలు రాలే. పంద్రాగస్టున పంటరుణం మాఫీకాలే.బస్సుల్లో సీట్లు దొరుకుతలే.ఆటో కార్మిలకు ఇస్తాన్న 12,000 జడ లేదు.వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12,000 జడ లేదు.రైతు భరోసా పైసలు ఇంతవరకు పడలే.రైతు బీమా ఊసే లేదు.ఇందిరమ్మ ఇండ్లు అస్సలే లేవు.పెంచుతానన్న పించను జాడలే లేదు.కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం తూకానికెక్కలే.420 రోజులు దాటినా ఆరు గ్యారంటీలు అమలుకాలే.నువ్ చేసే అప్పులకు అంతు లేదు.కేసీఆర్ కిట్ జాడలేదు. అమ్మవడి అయిపులేదు. మహిళలకు నెలకు 2500 జడ లేదు.న్యూట్రిషన్ కిట్ మటుమాయం. కాలేజ్ అమ్మాయిలకు స్కూటీలు జడ లేవు.పాఠశాలలలో పిల్లలకు అల్పాహారం అటకెక్కింది. రైతులకు ఇస్తానన్నా నాణ్యమైన 24 గంటల కరంటు కట్.వడ్లకు ఇస్తానన్నా బోనస్ ఊసే లేదు. నిరుద్యోగ భృతి జాడలేదు. దళిత బంధువులకు రాం రాం.రాష్టంలో 200 యూనిట్ల ఉచిత కరెంట్ జాడే లేదు. గురుకులాల్లో పురుగులన్నం,నీళ్ల చారు.నీ అబద్దాలకు అడ్డులేదు.నీ నోరుకు అదుపు లేదు.నీ అరాచకాలకు ఎదురులేదు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మీడియాను గొంతు నొక్కి.మీరు గొంతు చించుకొని మైకు ముంగట గప్పాలు కొట్టుడు బూతులు తిట్టడం తప్పా,మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర రైతన్నలకు చేసిందేమీ లేదు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కనబడటం లేదా వారి గోస వినబడడం లేదా రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వళ్లపు విజయ్, బతక అశోక్, బామరపు బాలరాజు,పండుగ కిరణ్,దాండబోయిన బాలరాజు, గంజి సందీప్ కుమార్,గాజుల నవీన్,ఎస్కే యాకూబ్,షరీఫ్, మోతే మనోహర్,భాషీర్,లక్ష్మణ్, నరసింహ,పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యల శేషు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో స్మార్ట్ ఫోన్ పై అవగాహన






**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు-స్మార్ట్ ఫోన్స్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతం అయినా రాయగిరి వెళ్లి తాము తయారు చేసినటువంటి ప్రశ్నావళి పత్రంలో ఉన్న ప్రశ్నలు అడిగి సమాధానాలు సేకరించారు.ఈ ప్రశ్నల్లో భాగంగా వినియోగదారుని కొనుగోలు శక్తి, అభిరుచులు,ఆలోచన విధానాలు వివిధ రకాల బ్రాండ్లు వాటి ధరలు, తయారీల గురించి మరియు వినియోగదారుల హక్కుల గురించి స్మార్ట్ ఫోన్స్ వల్ల ప్రయోజనాలు వాటి వల్ల కలిగే ఆటంకాలను ఎలా అవరోధించాలి అనే దాని గురించి పరిజ్ఞానం కల్పిస్తూ వినియోగదారులను చైతన్యవంతులుగా నాణ్యమైనటువంటి వస్తువు సేవలు గురించి అద్భుతమైన సదస్సు విద్యార్థులు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మరియు కళాశాల ఏఓ పి సునీత కళాశాల హెచ్వోడి జి సురేష్ మరియు అధ్యాపక బృందం వీ రాధ వీ లతా సంపత్ భరత్ నాగరాణి యమునా నరేందర్ ఉమా క్రాంతి కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణం గాంధీ పార్కు ఆవరణలో మహాత్మాగాంధీ వర్ధంతి

### -కాంగ్రెసు పార్టీ సేవాదల్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్ ఆవరణలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. గాంధీ పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని వారు మాట్లాడుతూ అన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన మాజీ చైర్మన్ బర్రె జాంగిర్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సత్యం ఆహింసను తమ సిద్ధాంతం మూలంగా భావించారు. ఆయన పేదరికాన్ని తగ్గించడం మహిళల హక్కులను విస్తరించడం అంటరానితనాన్ని అంతం చేయడం వంటి పనులు చేశారు. మహాత్మా గాంధీ చేసిన కొన్ని పనులు 1922 లో సహాయ నిరాకరణ ఉద్యమం 1930లో దండి స్టాల్ మార్చ్ తో ఉప్పు పన్ను సవాల్ చేయడంలో వారు నాయకత్వం వహించినాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి పెట్టమని పిలుపునిచ్చాడు గాంధీ యొక్క ప్రసిద్ధి నినాదం డూ ఆర్ డై దేశాన్ని ఉత్తేజపరిచింది. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీని మరియు అనేక ఇతర నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా ప్రతిస్పందించినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం భారత దేశ స్వతంత్ర పోరాటం యొక్క చివరి దిశగా గుర్తించబడింది. పెద్ద సంఖ్యలో జనాలు పాల్గొనడం జరిగింది మరియు బ్రిటిష్ పాలనకు గణనీయమైన అంతరాయం ఏర్పడింది. ఉద్యమం తక్షణమే స్వతంత్రం సాధించినప్పటికీ ఇది బ్రిటిష్ వారిపై ఒత్తిడిని తీవ్రతరం చేసింది. మరియు 1947లో భారతదేశం యొక్క అంతిమ స్వతంత్రానికి వేదికగా నిలిచింది. ఆగస్టు 1947 లో బ్రిటన్ స్వతంత్రం ఇచ్చింది. భారతదేశంలో అక్టోబర్ రెండు గాంధీ జయంతి జాతీయ సెలవు దినంగా ప్రకటించారు మరియు వలస పాలన అనంతరం భారతదేశంలో గాంధీని జాతిపితగా పరిగణిస్తారు. భారతదేశం యొక్క ఉద్యమ సమయంలో మరియు అనేక దశాబ్దాలలో అతను సాధారణంగా బాపు అని కూడా పిలవబడ్డాడు దీనికి అర్థం తండ్రి అని అర్థం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లైక్ అహ్మద్ జిట్ట వేణుగోపాల్ రెడ్డి వెంకట్ నాయక్ సోమ రవీందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ సేవాదళ్ టౌన్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు పిట్టల వెంకటేష్ ఓబిసి అధ్యక్షులు కల్య నాగరాజ్ వస్తువుల సాయికిరణ్ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి చైర్మన్ రాజు గోమారి ఎల్లారెడ్డి ఎండి కరీం హిర కార్ శ్రీనివాస్ వగ్రీ నరసింహ యాదవ్ వేషాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

### -దాతలను సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు



**వర్ధన్నపేట,30జనవరి,తరంగాలు :** విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు హరిలాల్ అన్నారు. మండలంలోని ల్యాబర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలను ఖమ్మంపాటి ఎల్లయ్య యాకమ్మ ల స్మారకంగా నిర్వహించగా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఖమ్మంపాటి రాధిక రఘువీర్ బహుమతులు అందజేసేందుకుగాను ఆర్థికంగా సహకరించారు. పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి 15000 వేల రూపాయల విలువ గల బహుమతులను పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా దాత ఖమ్మంపాటి రాధిక రఘువీర్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.అదేవిదంగా మన ఊరి మనబడి అనే శీర్షిక ను వాట్సాప్ గ్రూప్ లలో ప్రసారం చేసి దాతలతో మాట్లాడిన గ్రామ శివశక్తుల,గ్రామ దేవతల పూజారి బత్తిని సురేష్ కుమార్ గౌడ్ కు,ఉపాధ్యాయులు హరిలాల్ కు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు మల్లయ్య కుటుంబానికి గొర్ల కాపరుల సంఘం మండల అధ్యక్షులు కోరే భిక్షపతి ఆర్థిక సాయం



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొంగరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గొర్ల కాపరుల సంఘం మండల అధ్యక్షులు కోరే భిక్షపతి మృతుని పార్థీవ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి రూపాయలు 4000 నగదు సహకారం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, మజ్జిగ రాంబాబు, గర్ధసు లింగయ్య, నాతి స్వామి, ఎలిమినేటి తిర్మల్ రెడ్డి, మల్గా బీరయ్య, బూడిద వెంకన్న, అబ్బాసాయిలు, గట్టు శంకర్, కోరే శ్రీను, ఎలిమినేటి వెంకటేశ్వర్లు, మజ్జిగ నరేష్,యాస మహేందర్, మల్గ క్రాంతి,ఎండీ హైమద్, పంజాల రాజు, గడ్డం సతీష్, ఎలిమినేటి మాట్యగిరి,నాతి వినయ్,ఎండీ యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)** గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారులోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవి గాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది డిక్లరేషన్, గ్యారంటీ ల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది వారన్నారు మోసపూరిత పాలనకు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బారాస జిల్లా అధ్యక్షులు కవిత మాలోత్ .మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ భారస నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మార్నేనేని వెంకన్న పరకాల శ్రీనివాస్ రెడ్డి తేల్ల శ్రీనివాస్ యాళ్ళ మురళీధర్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ ఎండి ఫరీద్, మహబూబ్ పాషా గోగుల రాజు నల్లని నవీన్ రావ్ లూనావత్ అశోక్ నర్సింగ్ వెంకన్న మార్నినేని రఘు భూర్ల ప్రభాకర్ బోడ లక్ష్మణ్ బానోతు రామ్ నాయక్ సలీం.అసిఫ్ అలీ మానాది రాజేష్ బండి సంపత్ భారస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం




### -టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**హైదరాబాద్,30జనవరి,తరంగాలు :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడటం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు.గురువారం ఆరు గ్యారంటీల వివరాలను బిజెపి ఎంపీ.లక్ష్మణ్ కు పోస్ట్ ద్వారా పీసీసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాల్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతున్నారన్నారు. ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షల బ్లాక్ మనీ తెప్పించి వేస్తా అన్న మీ మోడీ హామీ ఏమైంది ? ఏటా కోటి మందికి ఉద్యోగాలిస్తామన్నారు. పదేళ్ల కాలం సరిపోలేదా? అని ఆయన ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందడం తప్ప, బీజేపీ దేశానికి చేసిందేమీ లేదన్నారు. పేదలకు అందుబాటులో ఉండాలని స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ ఆనాడు బ్యాంకులను జాతీయం చేశారని బండి సుధాకర్ గుర్తు చేశారు. కానీ ఈరోజు మోడీ అనాలోచితంగా బ్యాంకులను విలీనం చేసి, ఆ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. కేంద్ర పెద్దల మిత్రులకు దాదాపు 18 లక్షల కోట్లు మాఫీ చేసింది వాస్తవం కాదా? బీజేపీ నాయకులే సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచిత బస్సు ప్రయాణం కింద 136 కోట్ల మంది మహిళలు లబ్ది పొందగా, ఇందుకోసం ప్రభుత్వం 4500 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 50 లక్షల మంది గృహిణులు ఉపయోగించు కుంటున్నారన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ 43 లక్షల కుటుంబాలకు అందుతున్నదన్నారు.ఏడాది కాలంలో రైతుబంధు, రుణమాఫీ, రైతు భరోసా కింద 58,280 కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేసిన ముఖ్యమంత్రి రైతుబిడ్డ రేవంత్ రెడ్డి అన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని బండి సుధాకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# చార్ సౌ బీస్ పార్టీగా కాంగ్రెసు పార్టీ

### -రేవంత్ సర్కార్‌పై గొంగిడి సునీత తీవ్ర విమర్శలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** తెలంగాణలో 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారిందని బీఆర్ఎస్ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.దొంగ గాంధీలు తెలంగాణకు వచ్చి తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మండిపడ్డారు.గురువారం నాటికి కాంగ్రెస్ ప్రభుత్వానికి 420 రోజులు నిండాయి.హామీలు అమలు చేయలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించాం.గాంధీ విలువలు కేసీఆర్ పాటిస్తే కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.కేసీఆర్‌పై అబద్దాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్‌ను మించిపోయారు అని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండిపడ్డారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్ నగర్‌లో నిరుద్యోగులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కనీసం అందులో పావలా వంతు కూడా ఇప్పించలేక పోయారు. కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగాలు ఇచ్చినా కాంగ్రెస్ నేతలు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రచారం చేశారు. గురుకులాల్లో పిల్లలు వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు. విద్యార్థుల తల్లిదండ్రుల గుండె కోతపై ప్రభుత్వం స్పందించడం లేదు. యూరియాకు కూడా రైతులు చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డికి మంచి బుద్దిని ప్రసాదించి హామీలు అమలు చేసేలా చూడాలని జాతి పితను వేడుకుంటున్నాం అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# గుడిసెలను కాపాడాలని "తహసీల్దార్" కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు...



**తరంగాలు ప్రతినిధి/జనవరి 30** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన కోతుల ను ఆడిస్తూ బ్రతికే వాళ్లు గత 30 సంవత్సరముల క్రితం ఎస్.ఆర్ నగర్ లో గుడిసెలు వేసుకొని, రోడ్లమీద కాగితాలు ఏరు కుంటూ అత్యంత దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు .కొంతమంది భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు వారు నివసించే గుడిసెలపై కన్నేసి విలువైన భూములు కావున వాటిని ఆక్రమించుకోవడం కోసం అర్థబలాన్ని, అంగ బలాన్ని ఉపయోగిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.195 సర్వేనెంబర్ లో గల చెరువు శిఖం భూమిని పోలేపాక హేమలత భర్త పేరు ప్రసాద్ అనే వ్యక్తి మాకు అమ్మినదని ఫేక్ డాక్యుమెంట్లు తీసుకువచ్చి ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు వీరికి తోడు స్థానిక పోలీసులు కూడా మీ మీద కేసులు పెడతాము జైలుకు పంపిస్తాము.మీరు ఇల్లు ఖాళీ చేసి వెళ్లకుంటే చాలా ఇబ్బందులు పడతారని హెచ్చరిస్తున్నారు.కావున వారి బారి నుండి మమ్ములను కాపాడాలని స్థానిక తహసిల్దారు మహమ్మద్ ఇక్బాల్ ను కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఇట్టి విషయమై 195 సర్వే నెంబర్ ను సమగ్ర సర్వే చేసి విచారణ జరిపించి పేద ప్రజలైన కోతుల వారికి న్యాయం చేసి వారు ఉంటున్న ఇండ్లకు పట్టాలిప్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మార్వో రేపు రెవెన్యూ అధికారులను పంపించి సమగ్ర విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబాల సత్యం,దామెర కృష్ణ,పసులాది మల్లయ్య,కేతిరి రాజశేఖర్,చిలుకల పెళ్లి లక్ష్మి, పాండవుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందజేసి పంటలను కాపాడాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేత



**ఆలేరు ఆర్సీ, జనవరి 30(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో గల గ్రామాలకు గోదావరి జలాలను శామీర్పేట్ వాగు ద్వారా అన్ని గ్రామాలకు సకాలంలో సాగునీరు అందచేయాలనీ సాగు వేసిన పంటలను కాపాడాలని కోరుతూ గురువారం రోజు ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి 30 మంది మైలారం గ్రామ ప్రజలు రైతులు వినతి పత్రం అందజేశారు. సాగు నీటి విషయంలో స్పందించిన ఎమ్మెల్యే డిఈ కవితకి ఫోన్ చేసి,నీళ్లు వచ్చే అవకాశం కోసం మాట్లాడారు . ఫిబ్రవరి 4 తారీఖున స్వయంగా నేనే వచ్చి పరిశీలిస్తానన్నారు అని తెలిపారు. రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ మాజీ సర్పంచ్ బండ వెంకటేశం, శ్యామల్ రెడ్డి, యాదగిరి, బండ సంతోష్, ఆర్ జగదీశ్ గౌడ్, బుడుమ మల్లేష్,బంద్రా అయిలయ్య, సిద్దెంకి మల్లేష్, కొండల్ చారీ, శ్రీరాములు, బిక్షపతి,తదితర రైతులు పాల్గొన్నారు.

## భారత జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల 30 జనవరి తరంగాలు** గురువారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతిపిత మహాత్మా గాంధీ అని గురువారం రోజున ఆయన వర్ధంతి జరుపుకోవడం దివ్యస్మృతికి నివాళులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,, ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడేల్లి సదన్ కుమార్ ,దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, మడికొండ చెంగల్ రావు, మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎండి అలీ,యూత్ నాయకులు మచ్చ సుమన్ మంద శివశంకర్ మంద వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సుంకరి దిలీప్, సాధు రోహిత్, జిల్లెల్ల అనిల్ బొచ్చు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరుగుల వీరుడు లింగన్న కాతాలో మరో బంగారు పతకం

### -10 కిలోమీటర్లు (క్రాస్ కంట్రీ ) 35 నిమిషాల్లో పూర్తి ....

### -తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు రెండు బంగారుపతకాలు

### -అభినంధించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పది కిలోమీటర్ల బంగారు పతకం మరియు క్రాస్ కంట్రీ పది కిలోమీటర్లు పరుగుపందెంలో మరో బంగారుపతకాన్ని గెలుచుకున్నారు. విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మరియు అధికారులు అభినందించారు.

# విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారు

-ఇంజనీరింగ్,మెడికల్,డిగ్రీ,పీజీ ప్రాక్టికల్లోనే సీసీ కెమెరాల నిబంధన లేదు

-ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి

-హన్మకొండ డి ఐ ఓ కు వినతి పత్రం ఇచ్చిన ప్రవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం



**హన్మకొండ ప్రతినిధి జనవరి 30 (తరంగాలు)**

హనుమకొండ డిఐఓ కార్యాలయం లో హనుమకొండ డిఐఓ గోపాల్ కు వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం సమర్పించారు.ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని,దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు.ఇంజనీరింగ్,మెడికల్,డిగ్రీ,పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని,కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని హనుమకొండ డి ఐ ఓ గోపాల్ కు ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి,సభ్యులు షైన్ కుమార్,వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,పెంతల అశోక్ రెడ్డి,జక్కుల రాజు,లెక్కల రాజిరెడ్డి,సురేందర్ రెడ్డి,జనగాం శివ,కందకట్ల నరేందర్,ఐలి కర్ణాకర్,సందీప్, జయపాల్ రెడ్డి డబ్బుటా మహేష్,వెంకట్, కనకరాజు, బిక్షపతి,శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి,ఇంద్రసేన రెడ్డి, రుక్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

స్పర్ష్ కుష్టు వ్యాది అవగాహన కార్యక్రమము 30 తారీకు నుండి ప్రారంభమై ఫిబ్రవరి 13వ తారీకు వరకు క్షేత్ర స్థాయి సిబ్బంది అన్ని గ్రామాల్లో ప్రజలకు కుష్టు వ్యాది పై అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల ఐ ఎం ఏ హాలు నందు ఏర్పాటు చేసినటువంటి ఇంటెగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ రెండో బ్యాచ్ శిక్షణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మొద్దు బారిన మచ్చలు, రాగి వర్ణపు మచ్చలు గుర్తించినట్లైతే వారిని స్థానిక పిహెచ్ సి వైద్యుని వద్దకు పంపించి ఒక వేళ వ్యాధి నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అందించాలని తెలిపి, మహాత్మ గాంధీ కలలు కన్న విదముగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారత దేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని మహాత్మ గాంధీ వర్ధంతి రోజు కార్యక్రమములో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను అని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ట్రైనింగ్ డాక్టర్ సౌజన్య, బిజినెస్ మేనేజర్ ప్రశాంత్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లవరం, వాల్య, నరసింహ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, డి ఈ ఓ ఉమాకర్, అరుణ్, ఎల్ డి కంప్యూటర్ అరుణ్, శ్రీనివాస్, ఐలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా 2 నిమిషాలు మౌనం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ, సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులు, సిబ్బంది తో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుప్రసాద్ ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట, 30జనవరి, తరంగాలు :**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుడి కుటుంబానికి యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక శివ(29) ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ గురువారం మృతుడి నివాసానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూల్ల రవి,ఎస్సీ విభాగం



మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, చిదుముల్ల రవి,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవాల క్విజ్ పోటీలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 30 (తరంగాలు)**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా లో నిర్వహించిన రోడ్ భద్రత క్విజ్ కాంపిటీషన్ విజేతలకు డీటీఓ జైపాల్ రెడ్డి మరియు డీఈఓ రవీందర్ రెడ్డి బహుమతులు ఫాతిమా స్కూల్ లో అందజేశారు మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను



వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. ..ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయిచరణ్, వెంకట్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో స్కూల్ , టీచర్స్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్లో అడ్మిషన్లకు ప్రవేశ ప్రకటన

**తరంగాలు జనవరి 30 చెన్నారావుపేట**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ వెలువడింది. దీని కొరకు విద్యార్థులు తమ యొక్క ఆధార్ కార్డు తో మీ సేవలో కానీ ఆన్లైన్ సెంటర్లో గానీ బీసీ ఎస్సీ ఎస్టీమైనా రిటీఓసిఈ .డబ్ల్యూ.ఏస్ , బీసీ. విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అప్లికేషన్లను సమర్పించవచ్చు. అప్లికేషన్ సమర్పించడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28 హాల్ టికెట్ డౌన్లోడ్ ఏప్రిల్ 3 ప్రవేశ పరీక్ష ఏప్రిల్13వ తేదీ జరుగుతుంది. ఆరవ తరగతి వరకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు 7 ,8 ,9 ,10 తరగతి ల విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్ష ఉంటుంది . విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని చేసుకోగలరు.అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రత్యేకతలు ఐదు ఎకరాలవిశాలమైన స్థలంలోఅధునాతనమైన భవన సముదాయం అన్ని రకాల పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఫిజికల్




సైన్స్ బాటనీ జువాలజీ కెమిస్ట్రీకి ప్రత్యేకమైన ల్యాబ్ సౌకర్యం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్స్ కొరకు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ మరియు అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12000 స్కాలర్షిప్ సౌకర్యం అధునాతనమైన ఐఎఫ్పి ప్యానెల్స్ స్మార్ట్ బోర్డ్ టీవీ ద్వారా విద్యా బోధన ఉపాధ్యాయ బృందం సుమారు 20 సంవత్సరాల అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందంతో విద్యా బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మధ్యాహ్న భోజనము రెండు జతల బట్టలు ప్రతివిద్యార్థికి అందించబడుతుంది అదేవిధంగా ఎస్సీ ఎస్టీ పిల్లలకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపకార వేతనం సౌకర్యము కలదు విద్యార్థులకు మెడికల్ మరియు బ్యూటీ కి సంబంధించిన వృత్తి విద్యా కోర్సులను విద్యతో పాటు అందించబడును. ఐ ఐ ఐటీబాసరలో అత్యధిక సీటు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులు దీనితో పాటు విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కూడా కల్పించబడును.ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన నేర్పించే అంకిత భావం కలిగిన ఉపాధ్యాయ బృందం ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి గారు తెలిపారు

# జర్నలిస్టుల సమస్యల సాధన లక్ష్యంగా ముందుకెళ్తాం.

**-జర్నలిస్టులకు అండగా అల్లం నారాయణ ఆధ్వర్యంలోని టీయూడబ్లూజే**

**-టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్**



**హన్మకొండ ప్రతినిధి జనవరి 30 (తరంగాలు)** జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా టీయూడబ్లూజే హెచ్143 యూనియన్ పనిచేస్తుందన్నారు ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్. నేడు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన టియుడబ్ల్యూజే అనుబంధ యూనియన్ టెంజూ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టుల సమస్యలు తీరాలంటే అల్లం నారాయణ ఆధ్వర్యంలోని టి యు డబ్ల్యూజే యూనియన్ వల్లనే సాధ్యమన్నారు. జర్నలిస్టు వృత్తి ఎంతో కీలకమైందని, వార్తల ప్రచురణలో విలువలతో కూడిన కచ్చితత్వం ఉండాలన్నారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ జర్నలిస్టు లోకం ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు ఆయన. హనుమకొండ జిల్లాలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని, యూనియన్ కోసం కమిట్మెంట్ తో పనిచేయాలని టెంజూ కార్యవర్గానికి టి యు డబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్షులు మస్కపూరి సుధాకర్,అర్షం రాజ్ కుమార్ లు పిలుపునిచ్చారు.హనుమకొండ జిల్లా టెంజూ అధ్యక్షుడు బూరం ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి వేణు, కోశాధికారి సంజీవ్ తో పాటు హనుమకొండ టెంజూ ఉపాధ్యక్షులు కిషోర్,సంపత్, శ్రీనివాస్, రఘు,దిలీప్ సంయుక్త కార్యదర్శులు సాల్మన్,సుధీర్, రంజిత్, శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ జనవరి 30,తరంగాలు**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ నేతలు మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. జీడిమెట్లలోని గాంధీ విగ్రహానికి పుష్పమాలలు అర్పించి, మహాత్ముని సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్ల అరుణ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు దోర అరుణ్ అస్లాం, గాజులరామారం డివిజన్ ఉపాధ్యక్షులు సల్మాన్ అభిలాష్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు వేణు గౌడ్, రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు సోహైల్, చింతల్ డివిజన్ అధ్యక్షుడు బాలు, సూరారం డివిజన్ ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్యామ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు అజీజ్‌లి పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ లిసభ్యులు భాను గౌడ్, అరుణ్, అలీమ్, వెంకట్, అష్రఫ్, మోలానా, షబ్బీర్, యూసుఫ్, ఆదిత్య, ధన, గోపాల్ తదితరులు హాజరై, మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలు ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని పేర్కొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ని జయప్రదం చేయండి

**హన్మకొండ ప్రతినిధి జనవరి 30 (తరంగాలు)** హమాలి కార్మికులకు ప్రమాద,ఆరోగ్య భీమా అమలు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ 10వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి హమాలీలకు పిలుపునిచ్చారు.ముల్కనూర్ కేంద్రంలో హమాలి కార్మికులతో కలిసి ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... హమాలీ కార్మికులు ఎగుమతులు దిగుమతులు పని చేయడం ద్వారా ప్రభుత్వాలకు సెస్ ల రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న హమాలి కార్మికుల సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన విమర్శించారు.హమాలి కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిన ప్రాణాలు పోతే వారి కుటుంబాలు రోడ్న పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అందుకే రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వీరికి ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని వయసు పైబడిన వారికి నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ గుర్తింపు కార్డులు పనిగంటలు ప్రభుత్వంతో సంబంధం ఉన్న వ్యవసాయ మార్కెట్లు సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ స్టోర్ ఎఫ్సిఐ ఐకెపి కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలో జిల్లాలోని హమాలీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చక్రపాణి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, సంపత్, రాజు, శ్రీనివాస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి సహాయనిది



**కూకట్ పల్లి జనవరి 30,తరంగాలు**

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి 114 కి చెందిన వై. సుశాంత్ కి నానమ్మ సుగుణ సీనియర్ బిజెపి నాయకురాలు కి 60,000/- రూపాయల చెక్కు మంజూరైనవి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ , సీనియర్ నాయకులు మగ్దూం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రకాష్, సుధాకర్, అరుణ్, సలీం, పర్వేజ్ రాజ్ పటేల్ ,వరాహల స్వామి, రజిత జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి.

**-ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్.**






**కుత్బుల్లాపూర్ జనవరి 30,తరంగాలు**

భవన నిర్మాణ కార్మికుల మొదటి మహాసభ పొట్లూరి నాగేశ్వరరావు భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎండి యూసుఫ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం ఎఐటియుసి సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించడం వల్ల సిపిఐ నాయకులు ఇంద్రజిత్ గుప్తా,చతురనంద్ మీశ్రా లు గుజ్రాల్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా ఉన్న సమయంలో తీసుకొచ్చినటువంటి భవనిర్మాణ సంక్షేమ సంఘం బోర్డును నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు రావాల్సినటువంటి బీమా పథకాలు రాకుండా పోతున్నాయని, అదేవిధంగా గతంలో భవనిర్మాణ కార్మికులను వేలిముద్రలు లేకుండానే గుర్తింపు కార్డులు ఇచ్చేవారని కానీ నేడు వేలిముద్రలు ఖచ్చితమని నిబంధన పెట్టడం వల్ల అనేక మంది భవన నిర్మాణ కార్మికులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రంగా నష్టపోతున్నారని అటు పనులు చేయకుండా ఇటు కార్డులు పొందకుండా ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే వేలిముద్రలు అనే నిబంధనను తొలగించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం చట్టం రూపొందించడానికి, చట్టాలు భవనిర్మాణ కార్మికులు అందడానికైనా పోరాటం చేసేది కేవలం సిపిఐ,ఏఐటియుసి,ఎర్రజెండాలు మాత్రమేనని నేడు అనేకమంది నాయకులు వ్యక్తిగతంగా సంఘాలు పెట్టుకొని వ్యక్తిగతంగా లాభం పొందడానికే ఉన్నారు కానీ వాళ్ల ఉద్దేశంలో వాళ్ళ నాయకులుగా ఉండి,మిగతా అందరూ కార్మికులుగా ఉండడమే వాళ్లకు కావాలని కానీ సిపిఐ, ఏఐటియుసి మాత్రం కార్మికులే దేశాన్ని ఏలాలని కోరేటువంటి పార్టీలు కాబట్టి భవనిర్మాణ కార్మికులందరూ ఏఐటీయూసీ,సిపిఐ జెండా కింద పనిచేస్తూ ఈ దేశంలో కార్మికుల రాజ్యాన్ని తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది భవనిర్మాణ కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షులుగా కామ్రేడ్ ఉమా మహేష్ అధ్యక్షులుగా హరినాథ్, కార్యదర్శిగా సాయిలు ఉపాధ్యక్షులుగా బాలాజీ సాయం కార్యదర్శిగా ఓ రాములు ఆర్గనైజింగ్ సెక్రటరీగా తౌరియా కోశాధికారిగా ఆగం రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ,పరమేశ్వర్ భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామేల్, రవి, యాదగిరి, శివారెడ్డి, ప్రవీణ్ స్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ నాయకుడుకి మృతికి ఆర్థిక 10,000 సాయం అందించి గ్రామ కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు జనవరి 30 చెన్నారావుపేట**

చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసాని మల్లయ్య ఇటీవల మృతి చెందారు అతని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు అందించిన వారు మండల యువ నాయకుడు. వట్టే శ్రీనివాస్ రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షుడు .వట్టేతిరుపతిరెడ్డి. అందేవెంకటేశ్వర్లు .పెరుమాళ్ళమల్లారెడ్డి. సమ్మెట బిక్షపతి .కొల్లూరు మల్లయ్య. గుల్ల పెల్లి వెంకన్న. మండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు